# మధుబాబు



# చక్రతీర్థం

# చక్రతీర్థం

మధుబాబు

Kinige

CHAKRATEERTHAM

(Serialised in Swathi Weekly)

By :

Madhu Baabu

Edition:

December 2010

Publishers :

SRI SRINIVASA PUBLICATIONS

4/4, A.T.Agraharam,

Guntur - 522 004.

Ph : 0863 - 2357945

This book is digitized and brought to you by KINIGE

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# చక్రతీర్థం

"ఏందే రంగమ్మా! పొద్దుగాలే బయల్దేరినవ్.... పనిలోకి పోతున్నావా ఏంది?" అంటూ రంగమ్మను పలకరించాడు, సిటీకి అవతలిపక్క నుండే మురికివాడకి చెందిన పౌరుడు ఒకతను.

"అవును బాబాయ్.... నువ్వేంది ఈవేళప్పుడు ఈడున్నావ్?" అతనివైపు ఆశ్చర్యంగా చూస్తూ అడిగింది రంగమ్మ.

"మెయిన్ రోడ్డు మీద టాబూ హోటల్ కాడ నవరాత్రి పందిరి వేసిన్రు.

రాత్రి గానాబజానా పెట్టించిండ్రు. బాగా ఆలస్యం అయిపోయింది. ఆడనే పండుకున్నా!" తను ఆ సమయంలో రోడ్డు మీద కనిపించటానికి కారణాన్ని తెలియచేసాడు ఆ పౌరుడు.

"గానాబజానా కాదు... పందిరికాడ ఎవడో మస్తుగా తాగబోయించి వుంటడు. తాగి ఇంటికొస్తే పిన్నమ్మ నీ తాట ఒలిచేస్తుందని భయపడి పందిరికాడనే పండుకొని వుంటవ్... నాకు దెల్సు నీ సంగతి..." చురచురా చూస్తూ అన్నదామె.

"ఛాఛా... అదేం కాదు రంగమ్మా.... నీ మీదొట్టు... సారా ముకం చూసి మూడు నెలలైంది. నిజంగా గానాబజానాకాడ పండుకున్నా. కావాలంటే మన షరీపు ఇంకా పందరికాడనే వున్నాడు. ఆడిని అడుగు.... ఇంకనేబోతా.... మీ పిన్నమ్మ నిజంగానే తాగి తందనాలాడ్తున్నానని అనుకుంట" దంటూ మురికివాడవైపు వెళ్ళిపోయాడా పౌరుడు.

‘నీ మాటల్ని నమ్మినోడు నరకానికి బోవాల్సిందే... నోరుదెరిస్తే.... అబద్ధాలే’ అని తనలో తాను అనుకుంటూ వడివడిగా ముందుకు అడుగులు వేసింది రంగమ్మ. టాబూ హోటల్ దగ్గరికొచ్చేసరికి ఆమెకు అగుపించింది అందంగా అలంకరించబడిన నవరాత్రి పందిరి.

పందిరి మధ్యలో ఎత్తయిన బల్లమీద చిద్విలాసంగా చూస్తూ కూర్చుని వున్న విగ్రహాన్ని చూడగానే అప్రయత్నంగానే చేతులు జోడించిందామె.

“గట్టిగా నమస్కారం పెట్టుకో రంగమ్మా... మంచి మొగుడు రావాలని కోరుకో” అని పందిరి పక్కనుంచి కామెంట్ చేసింది ఒక కంఠం. అది విని ఉలిక్కిపడి అటు చూసిన ఆమె కళ్ళకు, పొడవాటి చీపురుతో పందిరి చుట్టుపట్ల శుభ్రం చేస్తున్న షరీపు కనిపించాడు.

“నువ్వేంటి బాబాయ్.... నువ్వు ఈడ పనిచేస్తున్నావేంటి?” ఆశ్చర్యంగా అతన్ని అడిగింది.

“రోజుకి యాభై రూపాయలు ఇస్తామన్నారు బేటీ... బేకార్‌గా ఇంట్లో కూర్చుంటే ఆ డబ్బులు వచ్చి ఒళ్ళో పడతాయా? కష్టపడేవోడికి ఏ పనయినా ఒకటే... ఏదైనా ఒకటే... అవునూ.... నువ్వేంది... ఇంత పొద్దున్నే...” అంటూ మాటల్ని ఆపాడు షరీపు.

“ప్రశాంతి కాలనీలో రవిబాబుగారింట్లో పనిచేస్తున్నా. ఇదివరకు ఓసారి అడిగినవ్.. చెప్పినా.. అప్పుడే మర్చిపోయినవ్...” నిష్టూరంగా అన్నది రంగమ్మ.

"అవునుగదూ... మర్చిపోయినా... ముసలితనం వస్తున్న కొద్దీ మతిమరుపుతనం కూడా ఎక్కువ అయిపోతుంది... ప్రశాంతి కాలనీకి పోయే బస్సు" అంటూ రోడ్డువైపు చూసి "అదిగో.... అదిగో వచ్చేస్తోంది ఎల్లు బేటీ.... త్వరగా ఎల్లు" అంటూ రంగమ్మను తొందరచేశాడు షరీపు.

పాతిక గజాల దూరంలో వున్న బస్‌స్టాప్ వైపు పరుగెత్తింది రంగమ్మ. అంతలోనే చెవులు చిల్లులు పడేటట్లు వినవచ్చింది ఆమెకు షరీఫ్ అరిచిన అరుపు.

"పట్టుకో... పట్టుకో... చోర్ బద్మాష్ పట్టుకో...." గిరుక్కున వెనుతిరిగి పందిరివైపు చూసింది. షరీపు అరిచిన అరుపును విని బిలబిల లాడ్తూ బైటికొచ్చేస్తున్నారు టాబూ హోటల్లో చాయ్ తాగుతున్న కస్టమర్స్ అందరూ. "పట్టుకోండి... పట్టుకోండి...." అని కేకలు పెడుతూ పందిరి వెనుక భాగంలో వున్న ఖాళీస్థలంలో గుమిగూడుతున్నారు.

"ఏమయింది బాబాయ్? ఏమయింది? ఎందుకు అలా అరిచావ్?" పెద్ద పెద్ద అడుగులు వేస్తూ అక్కడికి పోయి, షరీపుని అడిగింది రంగమ్మ.

"ఎవరో ముసల్ది బేటీ... బాగా ముసల్ది... నడుము వంగిపోయింది. అయినాసరే బుద్ధి మాత్రం ఎదవబుద్ధి. అమ్మోరి దగ్గిరున్న హారతిపళ్ళేన్ని తీసుకుని ఉడాయిస్తోంది....." చెప్పాడు షరీఫ్. ముందుకు అడుగువేసి గుంపులో జొరబడింది రంగమ్మ. అడ్డంగా వున్న ఆఖరి ఇద్దరి మనుష్యుల్ని అవతలికి నెట్టివేసి కిందికి చూసింది.

తొంభై, వంద సంవత్సరాల వయస్సున్నట్టు ముడతలతో చాలా అసహ్యకరంగా కనిపిస్తోంది కింద పడిపోయివున్న ముసలి మనిషి అవతారం. గోగుపుల్లల మాదిరి సన్నగా వున్న చేతులతో పందిరిలోనుంచి ఎత్తుకొచ్చిన హారతి పళ్ళెరాన్ని గుండెలకదుముకుంటోంది.

"ఆగండి... కాస్తంత ఆగండి... గట్టిగా కొడితే కళ్ళు తేలవేసేస్తుంది. ఆగండి" అంటూ, పిడికిలితో ఆ ముసలి మనిషిని హింసించబోతున్న ఒక పౌరుడిని ఆపింది రంగమ్మ.

"చస్తే పీడా వదిలిపోతుంది... ఇట్టాంటోళ్ళని ఊరికే వదిలిపెట్టకూడదు. ఇంకోసారి చేయకుండా గుణపాఠం చెప్పాలి" అంటూ చేయి ఎత్తాడు ఆ పౌరుడు. "చాల్చాల్లేవయ్యా... ఇప్పుడో ఇంకాస్సేపటికో అయిపోయేటట్టున్న ఆ మనిషిని కొట్టటం గొప్ప అనుకుంటున్నావా? అసలు జరిగిందేమిటో అడగద్దా....? ఆగు... అవతలికి జరుగు" అంటూ అతన్ని అవతలికి నెట్టి, మూట మాదిరి పడివున్న వృద్ధురాలి దగ్గిరికి చేరుకుంది రంగమ్మ.

"పందింట్లో నుంచి అమ్మవారి హారతి పళ్ళెం ఎత్తుకురావచ్చా? తప్పు కదా మామ్మా. పళ్ళెం ఇచ్చేయ్" మృదువుగా అడుగుతూ, ఆ పళ్ళేన్ని తీసుకోవటానికి ట్రై చేసింది.

"ఇది... ఇది... ఈ పళ్ళెం నాది. నా తల్లి వుంది ఈ పళ్ళెంలో... నా తల్లి దాక్కునుంది. నేను ఇవ్వను" అంటూ ఆ హారతిపళ్ళేన్ని మరింతగా గుండెలకు అదుముకుంది కింద వున్న వృద్ధురాలు.

“ఇందులో నీ తల్లి వుండటం ఏమిటి మామ్మా.... ఇది వట్టి ఇత్తడి పళ్ళెం. అమ్మావారికి హారతి ఇచ్చేందుకు తెచ్చారు” ఆమె భుజం మీద చేయివేస్తూ మరింత అనునయంగా అంది రంగమ్మ.

“ఇత్తడి పళ్ళెంకాదు... పుత్తడి... ఇదీ పుత్తడితో చేసింది. నన్ను ఏమార్చటానికి నా తల్లి దీన్ని ఇత్తడిగా మార్చేసింది. ఇది నాది... నాదే...” చెప్పిందా వృద్ధురాలు.

“కాదు మామ్మా.... అది పుత్తడి పళ్ళెం కాదు.. మొన్న సాయంత్రము ప్రత్యేకంగా పనికట్టుకుని వన్ టౌన్లో కొనుక్కొచ్చాం.... అది ఇత్తడి పళ్ళెమే...” అంతవరకూ కొంచెం అవతలగా నిలబడిన షరీఫ్ వెంటనే అన్నాడు.

“మీరు... మీరు నన్ను మోసం చేయటానికి మాట్లాడుతున్నారు.... ఇది.. ఈ పళ్ళెం” అంటూ మాటల్ని ఆపి, పళ్ళెం వంక చూసింది వృద్ధురాలు.

“లేదు మామ్మా... నిన్ను మోసం చేయటం లేదు. ఇది అమ్మావారి పూజకోసం కొనుక్కువచ్చిన పళ్ళెం. నీది కాదు ఇచ్చేయ్... మనది కాని వస్తువును మనం తాకను కూడా తాకకూడదు. పెద్దదానివి నీకు చెప్పకూడదు. ఇచ్చేయ్ మామ్మా...” అంటూ వృద్ధురాలి దగ్గర నుంచి ఆ పళ్ళేన్ని తీసుకునే ప్రయత్నం చేసింది రంగమ్మ.

పది క్షణాలు గడిచిన తర్వాత అయిష్టంగానే పళ్ళేన్ని ఇచ్చేసింది వృద్ధురాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1689**

*** * ***

**Read other books of Madhu Baabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20**